# జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 15
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 36
5-9-1986
శుక్రవారం
12 పేజీలు రూపాయి


# మార్కెటింగ్ సొసైటీలో 25 లక్షల స్వాహా?

- తడిసిన ధాన్యం పేరుతో మంచి బియ్యం ఎగుమతి
- రేట్ల చెల్లింపులో వ్యత్యాసాలు
- మిల్లర్లతో లాలూచీ
- ఆడిట్‌లో అన్నీ అభ్యంతరాలే
- ప్రభుత్వానికి కలెక్టర్ నివేదిక

నెల్లూరుజిల్లా మార్కెటింగ్ సొసైటీలో లక్షలాది రూపాయల స్వాహాకార్యం వెలికి వచ్చిందా? అధికారులెవరూ పెదవి విప్పి బయట చెప్పకుండా తక్కెళ్ళాడుతున్నారు. మేము సేకరించగలిగిన సమాచారాన్ని బట్టి ఆశ్చర్యం కలిగించే స్థాయిలోనే అవినీతి తొంగి చూస్తున్నట్లు కన్పిస్తోంది; ఈ కదలికకు కారణమైన తీగ, జాయింటు కలెక్టరేట్ అధికారుల చేతిలో వున్నట్లుంది; వారు దాన్ని చేతికొంది లాగుతున్నారు!

మార్కెటింగ్ సొసైటీలో పెద్దఎత్తున గోల్మాల్ జరిగిందన్న ఆరోపణ మూడు సంవత్సరాలక్రితమే విన్పించింది. ఐతే, అప్పటి స్థానిక నాయకులు, ఇప్పటి కావూరు ఎమ్మెల్యే శ్రీ ఆనం రామనారాయణరెడ్డి వాటిని పూర్తిగా తిరస్కరిస్తూ, సవివరమైనసాక్ష్యాలుచూపి, పత్రికలనోరు మూయించారు. అనాటి కలెక్టర్ కుమారి కె సుజాతారావు ప్రభుత్వానికి ఒక నివేదికకూడా పంపింది. అంతటితో ఆ వివాదం సమసిపోయిందనే అందరూ అనుకున్నారు; ఆవిషయమే మర్చిపోయారు.

1983 నవంబరు, డిసెంబరు మాసాల్లో మార్కెటింగ్ సొసైటీ రైతుల నుంచి ముక్కిపోయిన, విరుగుడుకల్గిన ధాన్యంకొని, మద్రాసుకు ఎగుమతి చేయడానికి ప్రభుత్వానుమతి సంపాదించింది. ఇది రైతులకు పెద్దవరంగా భావించారు. రామనారాయణరెడ్డి అప్పటొక పత్రికా విలేఖరుల సమావేశంపెట్టి, తమ సొసైటీ ఈ ధాన్యంవ్యాపారాన్ని లాభనష్ట రహితంగా నిర్వహించి, అదనంగా మిగిలిన డబ్బును రైతులకే బోనస్‌క్రింద ఇస్తామని ప్రకటించారు. దానితో రైతులు కూడా, మిల్లర్లనువదలి, వేలాది టన్నులు మార్కెటింగ్ సొసైటీలకే అమ్మారు. సొసైటీ వాటిని మద్రాసుకు ఎగుమతి చేసింది. ఆ నాటికి మద్రాసులో బియ్యానికి అపరిమితమైన కటకట. వుండడంతో, వారు అధికధరలిచ్చి కొన్నారు, సొసైటీ మంచి లాభమే ఆర్జించింది. తర్వాత దాలాకాలానికి రైతులకు పుట్టికింతని బోనస్‌కూడా ఇచ్చారు.

అయితే ఈ లావాదేవీలలో సొసైటీ సంపాదించిన ఆదాయంకంటే, పాలకవర్గం లేదా అధికారులు ఆర్జించినలాభమే అధికమని ఇప్పుడు విచారణలో తేలిందట. పాలకవర్గం పదవీకాలం తీరినతర్వాత, మార్కెటింగ్ సొసైటీకి జాయింట్ కలెక్టరు శ్రీ దయాచారి ఇన్‌ఛార్జిగా నియమితులైనారు. ధాన్యం వ్యాపారంలో గోల్మాల్ సంఘటనలు ప్రజలు, పత్రికలు మర్చిపోయినా, ఆయనమాత్రం వదిలిపెట్టినట్టులేదు. ఈ సంవత్సరకాలంగా, వ్రాతఫైలూ, ప్రతి కాగితం సంపాదిగా పరిశీలించినట్టు న్నారు. ఈలోగా ఆడిట్ జరిగిందట. వారు పెద్దసంఖ్యలో లొసుగులు కనిపెట్టారట, దానిపై నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ అధికారులు కలెక్టరుకు ఫిర్యాదుపత్రం పంపారట. కలెక్టర్ శ్రీ జన్నత్‌హుసేన్ ఈ విషయమై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీచేశారు. ఆ దర్యాప్తు ఇంకా పూర్తికాలేదు.

అటు ఆడిట్‌లోకాని, ఇటు దర్యాప్తులో కాని బయటపడిన పెద్ద గోల్మాల్ - మద్రాసుకు జరిగిన ఎగుమతి, ప్రభుత్వం సొసైటీకి కేవలం తడిసిన, విరుగుడు కల్గిన ధాన్యం ఎగుమతికే పర్మిట్లు ఇచ్చింది. అయితే ఆ పర్మిట్ల ఆధారంతో, మంచి నాణ్యత కల్గిన బియ్యం ఎగుమతి చేశారట. తడిసిన ధాన్యానికి, మంచిబియ్యానికి ధర దాదాపు రెట్టింపు తేడా వుంటుంది. ఆ మిగులు సొసైటీ పుస్తకాలలో జమ అయ్యే అవకాశంలేదు. వ్యక్తుల జేబులలోకి పోయివుండాలి. అదే ధాన్యం ఎగుమతిచేస్తున్న 10 లారీలను కూడా అప్పుడు అధికారులు పట్టుకున్నారు. తర్వాత ఎఫ్. సి. ఐ. నిపుణులు కూడా అదే తేల్చారట. ఆ లారీ నంబర్లు, ఇతర వివరాలుకూడా అధికారులకు లభించినట్లున్నాయి. కాని వారు బయటపెట్టడంలేదు.

**మా ప్రత్యేక విలేఖరి**

నిజమైతే ఆ వ్యక్తులెవరు? ఆ మొత్తమెంత? అనధికారికంగా తెలుస్తున్న సమాచారాన్ని బట్టి, ఈ మొత్తం 10 లక్షలవరకు వుండవచ్చు నంటారు.

అసలు మార్కెటింగ్ సొసైటీకి మంచి ధాన్యం ఎక్కడినుంచి వచ్చింది? ఏ మిల్లర్ల దగ్గరనుండి తీసుకున్నారు? అది అధికారయుతంగా జరిగిందా? లేక వెనుక చాటుగా తెచ్చారా? అందుకు కారకులెవరు?

తడిసినధాన్యం పర్మిట్లతో మంచి

మద్రాసులో అమ్మినరేటు ఒకటి, రికార్డులకు ఎక్కినరేటు ఇంకొకటి అంటున్నారు. ఎంతవరకునిజమో మాకు తెలియదు. పుట్టికి పదినుంచి యాభైరూపాయలవరకు తేడాలు కన్పించాయని, ఇది రికార్డుల సాక్ష్యాలతో నిరూపించడం సాధ్యంకాకపోయినా, ఈ తర్దులో అవి సీతిఖాతా బజారులక్షలకు పైమాటేనని ఒక అధికారి రహస్యంగా మా చెవిలో ఊదారు.

—కొరవ 7వ పేజీలో

## రిజర్వేషన్లు చెల్లవు!

### -హైకోర్టు తీర్పు


రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతులవారికి విద్యా సంస్థలలో, 44 శాతం ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఇస్తూ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేసింది. 50 శాతానికి మించి రిజర్వేషన్లు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని, ఈ కేసును విచారిస్తున్న డివిజన్ బెంచి అభిప్రాయం వ్యక్తంచేసింది. అందువల్ల రిజర్వేషన్లు చెల్లవని న్యాయమూర్తులు శ్రీ బి. పి. జీవన్ రెడ్డి, శ్రీ కె. రామస్వామి, శ్రీ వై. అంజనేయులు తీర్పుచెప్పారు. రిజర్వేషనకు 12 వేలరూపాయల పరిమితి విధించడానికి రాష్ట్రప్రభుత్వానికి అధికారం వున్నప్పటికీ, ఇది ఏకపక్ష నిర్ణయంగా కన్పిస్తూందని న్యాయమూర్తులు భావించినట్లు తెలిసింది.

తీర్పువివరాలు ఇంకా అందలేదు.


సాటిలేని మేటి

ECtv

ఇప్పుడు పూర్తిసర్వీసు సదుపాయాలతో నెల్లూరు టౌనులో మావద్ద లభిస్తున్నది.




AVAILABLE THE FAMOUS PORTABLE ECTV

Authorised Sales & Service Dealers

| | |
|---|---|
| గాయత్రి ఎలక్ట్రానిక్స్ | గాయత్రి ఎలక్ట్రానిక్స్ |
| సూపర్‌మార్కెట్ దగ్గర | 8, జి. వి. యస్. ఆర్. కాంప్లెక్స్ |
| 17/129, ట్రంకురోడ్డు | పాత నెహ్రూ మాన్షన్ |
| నెల్లూరు. | మద్రాసు బస్టాండు దగ్గర |
| ఫోన్: 6273. | నెల్లూరు-524 003 |




వివాహాది శుభకార్యాలకు

సూట్స్ & సఫారి కుట్టుట

మా ప్రత్యేకత

## నెల్లూరు నలుచెరగుల్లో
### విమర్శకుడు

### శ్రీనివాసులురెడ్డిగారికి అనారోగ్యం

రవిమ్యామంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు అనారోగ్యపీడితులైనారు. నాలుగురోజుల క్రితం ఆయనకు హఠాత్తుగా గుండెల్లో నొప్పి వచ్చిందట. వెంటనే నిజాం మెడికల్ ఆస్పత్రికి తరలించారు. ఇప్పుడు కులాసాగా వున్నారు. అయితే డాక్టర్లు విశ్రాంతి తీసుకోమన్నారట. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, ఆయన మంత్రివర్గ సహచరులు పెక్కుమంది శ్రీనివాసులురెడ్డిగారిని పరామర్శించి వచ్చారు.

శ్రీనివాసులురెడ్డిగారు త్వరలో ఆరోగ్యవంతులుకావాలని జిల్లా ప్రజలందరూ కోరుకుంటున్నారు.

### జనార్దనరెడ్డి

రాష్ట్ర కాంగ్రెసునాయకులు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి 6 తేది ఉదయం నెల్లూరు వస్తున్నారు. ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు మండల కాంగ్రెసు కార్యకర్తల సభలో పాల్గొంటారు. తిరిగి 11 తేది నాయుడుపేట, దొరవారిసత్రం మండల సమావేశాలకు హాజరౌతారు.

### బంద్‌లో ప్రమాదం

రిజర్వేషన్ల బంద్‌రోజు, శిలామహల్ దగ్గర జరిగిన ఒక లారీ ప్రమాదంలో రాధాకృష్ణయ్య (70) అనే వృద్ధుడు ప్రాణాలు కోల్పోయారు. రాళ్ళ లారీ ఒకటి నగరములో దూసుకురావడం చూసి, విద్యార్థులు నిలిపివేశారట. ఆ హడావుడిలో లారీని వెనక్కుమళ్ళిస్తూ డ్రైవరు తికమకపడి ఒక టీ బంకును గుద్దేశాడట; బంకు లోపల వుండిన రాధాకృష్ణయ్య హరీ అన్నారు. అప్పుడే అక్కడకు వచ్చిన కలెక్టర్ శ్రీ జన్నత్ హుస్సేన్ అతని కుటుంబానికి ఐదువేలు నష్టపరిహారం ప్రకటించారు.

# బంద్ దిగ్విజయం–బస్సుకాల్చే యత్నం!

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జిల్లా నవసంఘర్షణ సమితివారు 4 తేది నెల్లూరులో సంపూర్ణ బంద్ నిర్వహించగలిగింది. సాయంత్రంవరకు ఒక్క వాహనాన్ని రోడ్లలో తిరగనివ్వలేదు; ఒక్క అంగడి తలుపు తెరవనివ్వలేదు. బ్యాంకులు పనిచేయలేదు; సినిమా హాళ్ళలో ప్రదర్శనలులేవు; పెక్కు ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి; ఆఖరకు పోస్టాఫీసుకూడా మూతపడింది. మధ్యాహ్నంవరకు టెలిగ్రాఫ్ సౌకర్యం లేదు.

గత బంద్ కంటే ఈసారి విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. టౌన్‌లోని అన్ని కీలకకేంద్రాలలో గుంపులు గుంపులుగా కార్యకర్తలు నిలబడ్డారు. హరనాథపురంలో ఒకచోట రోడ్డుకడ్డంగా పైపులుపెట్టి, సైకిళ్ళనుకూడా కదలనివ్వలేదు. నవాబుపేట, వి. ఆర్. కాలేజి, ఆత్మకూరు బస్టాండు తదితర ప్రాంతాలలో కూడా కార్యకర్తలు నిలబడ్డారు. పోలీసు బందోబస్తు కట్టుదిట్టంగా వుండింది కాని, వారెక్కడా జోక్యం కల్పించుకోలేదు.

బుజబుజనెల్లూరు దగ్గర ఒక ఆర్.టి.సి. బస్సును తగలబెట్టడానికి విద్యార్థులు ప్రయత్నించారు. కాని విఫలమైనారు. నెల్లూరుతోపాటు కోట, విద్యానగర్, కావలి, గూడూరువంటి చోట్ల కూడా సంపూర్ణ బంద్ జరిగింది. కోటలో 5 తేది ఉదయంకూడా విద్యార్థులు బస్సులనిలిపి, టైర్లకు గాలి పెరికేశారు.

### కావలి లెక్చరర్‌కు డాక్టరేట్

కావలి జవహర్‌భారతి హిందీ లెక్చరర్ శ్రీమతి తుర్లపాటి కమలకుమారికి శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ డాక్టరేట్ ప్రసాదించింది. హిందీ సాహిత్యరంగంలో ఒక నవశకానికి కర్తగా కీర్తింపబడిన సూర్యకాంత త్రిపాఠి నిరాలా సాహిత్యంపై ఆమె సమర్పించిన పరిశోధనాశ్రంపై పిహెచ్‌డి ప్రదానం చేశారు. జవహర్‌భారతిలో డాక్టర్ పట్టా పొందిన తొలి మహిళ ఈమె.

### జపాన్ వెళ్ళిన నెల్లూరు ఇంజనీరు



తిరుపతి, ఇంజనీరింగ్ కాలేజిలో మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె. వేణుగోపాలరెడ్డి 30 తేది జపాన్ వెళ్లారు. టోక్యోలో జరిగే "3 వ ఆసియా కాంగ్రెస్ ఫ్లూయిడ్ మెకానిక్స్ కాన్ఫరెన్స్" లో ఆయన పాల్గొంటారు. తర్వాత టోక్యో, క్యోటో విశ్వవిద్యాలయాలలో వైజ్ఞానిక ప్రసంగాలు చేస్తారు.

వేణుగోపాలరెడ్డి, నెల్లూరు తాలూకా నారికేళ్ళపల్లి వాసి; శ్రీ కాటంరెడ్డి జయరామరెడ్డి సోదరుడు.

–కొరవ 7వ పేజీలో


సువర్ణావకాశం — వచ్చింది మీ ముందుకు

సింహపురి వాసుల అభిమాన వాహనము IND-SUZUKI మోటారు సైకిలును ఇంతకు ముందు బుక్‌చేయక, ప్రయారిటీ ఇబ్బందులతో నిరాశ చెందిన మా IND - SUZUKI మోటారు సైకిలు అభిమానులకు అందజేస్తున్నాం ఈ సువర్ణావకాశం.

బుకింగ్ అవసరములేకుండానే వెంటనే మీ అభిమాన మోటారువాహనం IND SUZUKI ని నేడే సగర్వంగా మీ స్వంతం చేసుకొని సంతృప్తినొందండి.

**At last, you can ride the way the world does!**

**IND-SUZUKI**
**AX-100**




★ High performance engine with reed valve 100 cc 8.25 h.p.
★ Maximum speed 90 k.m./hr.
★ Good fuel efficiency-65 km/litre
★ Superb styling with specially designed suspension and durable frame
★ Separate lubrication system
★ Electronic ignition
★ 4-speed gears

DEALERS :

**M. G. BROTHERS**

DARGAMITTA (Phones. 4976-6413) NELLORE-524 003.



గృహిణులకు మహదవకాశం

కేవలం నెలకు రు. 4/-ల ఖర్చుతో నెల్లూరులోని 250 పాపులరైన షాపుల్లో మీ కుటుంబమునకు కావలసిన ఏ వస్తువులనైనా 5% నుండి 25% వరకు డిస్కౌంటుతో కొనుగోలుచేయండి మరియు ఫ్రిజ్ టీవీలు, రేడియోలు, గ్రైండర్స్ మొ॥ గృహోపకరణములు కొనదలచిన, అమ్మదలచిన మాతో సంప్రదించండి. బంగారు నగలపై కూడా సవరకు రు. 40/- లు డిస్కౌంటు లభించును.

డి. సుజాత B. A.,
బిజినెస్ మేనేజరు, న్యూ ఫెసిలిటి క్లబ్ (రిజిస్టర్డ్ నం. 221)
16/7-1, మేడమీద ముత్తరాజు గోపాలరావు స్ట్రీట్-ట్రంకురోడ్డు, నెల్లూరు

జీతం – కమీషనుమీద పనిచేయుటకు యువతీ యువకులు కావలెను.



AVAIL BUMPER OFFER

**Crown TV**

**IN YOUR TOWN**

AT AHMEDABAD PRICES!

C T 701 Dx Model Rs. 8,250/-
C T 705 M Model Rs. 10,200/-

For Details: Contact Authorised Show Room:

**STEREO SOUNDS**

Opp. Indian Bank
Trunk Road : : NELLORE-524 001
Phone: 5428

# ప్రభుత్వంపట్ల ఉద్యోగుల విశ్వాసరాహిత్యాన్ని ప్రతిబింబించాయి సెక్రెటేరియట్ దుర్ఘటనలు!

సెక్రటేరియట్‌లో 8. తుదోజులపాటు జరిగిన బీభత్సకాండ, ఇటువంటి ఏ రాష్ట్ర చరిత్రలో నూ జరిగివుండదేమో! ప్రభుత్వ ప్రతిష్ఠను, పటిష్ఠతకు ఒక చిహ్నంగా భావించబడే సచివాలయంలో ప్రభుత్వాధినేతలకు పరాభవం ఎదురుకావడం అందరికీ విచారం కల్గిస్తూంది. ఎన్టీ రామారావుతో రాజకీయంగా విభేదించేవారు కూడా ఈ దురదృష్టకర పరిణామాలపట్ల ఆందోళన, ఎన్టీఆర్‌పై సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. తానుచేసే విధాన నిర్ణయాలను అమలుచేయవలసిన ఉద్యోగుల చేతనే ఇంతగా అవమానితుడైన రామారావునుచూసి అందరూ జాలిపడుతున్నారు. ఏ రాష్ట్ర ముఖ్యమంత్రికీ ఎదురుకాకూడని పరాభవం ఇది.

సెక్రటేరియట్ ఉద్యోగులు, ముఖ్యంగా మహిళా ఉద్యోగినులు ముఖ్యమంత్రిని ఒక జేబుదొంగకంటే హీనంగాచూశారు. వినడానికే రోతకలిగించే పదజాలంతో దూషించారు. ప్రభుత్వాధినేత అన్నగౌరవం ఇవ్వకపోతే పోయారు, తోటిమనిషన్న విచక్షణకూడా లేకుండా ప్రవర్తించారు. నాదెండ్ల భాస్కరరావు హయాంలో గ్రంథి మాధవి వంటి ఎమ్మెల్యేలు జీపీస్ పెండాపూర్వక ప్రసంగాలకంటే చౌకబారు మాటలతో ఆయన్ను చిత్రవధచేశారు.

నిజానికి సెక్రెటేరియట్ ఉద్యోగులు ఇంతగా రెచ్చిపోవడానికి, సభ్యతాహీనంగా వ్యవహరించడానికి సరైన కారణంకూడా కన్పించలేదు. విద్యార్థినుల పట్ల పోలీసులు అసభ్యంగా, దౌర్జన్యంగా ప్రవర్తించడమే ఈదుర్ఘటనలకు ప్రేరణ అనుకుంటే, దానికి నిరసన చెప్పవలసిన మార్గం వేరు, ఎన్నో ఉద్యమాలను, ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలను నిర్వహించిన సెక్రటేరియట్ నాయకులకు, ఈ చిన్న సంఘటనను ప్రతిఘటించే మార్గం తెలియక అయోమయంలో అతిగా వ్యవహరించారనుకోవడం పొరపాటు. ప్రభుత్వంపట్ల, ప్రభుత్వాధినేతలపట్ల ప్రభుత్వోద్యోగులలో క్రమక్రమంగా క్షీణిస్తున్న విశ్వాసరాహిత్యానికి ఈదుర్ఘటనలు అద్దంపట్టాయని పరిశీలకులు భావిస్తున్నారు.

ఎన్. టి. రామారావు అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వం తనకు శత్రువు అన్న ధోరణి ఉద్యోగులలో ప్రబలిపోయింది. తాము ప్రభుత్వంలో ఒకభాగం అన్న మానసిక అనుబంధం ఉద్యోగులలోనే కాక, ఉన్నతాధికారులలోకూడా లోపించింది. అందువల్లనే జరిగింది స్వల్ప సంఘటనే అయినా ఉద్యోగులు తిరుగుబాటు చేశారు. విచక్షణ కోల్పోయారు.

హోంశాఖ కార్యదర్శితో సహా, అందరు సీనియర్ ఐ ఎ ఎస్ అధికారులూ ముఖ్యమంత్రికి జరుగుతున్న పరాభవాన్ని మౌనసాక్షులవలెచూస్తూ, నిర్లిప్తంగా వుండిపోవడం మరీ విస్మయం కల్గిస్తున్న విషయం. నిజానికి ఈ దుర్ఘటనలకు, పోలీసుల వైఫల్యానికి నైతిక బాధ్యత స్వీకరించవలసింది హోంశాఖ కార్యదర్శే! అయినా ఆయన కిమ్మన లేదంటే, అధికారులలో ఉద్యోగులలో ప్రభుత్వంపట్ల ఎంత భక్తిశ్రద్ధ లున్నాయో అర్థం చేసుకోవచ్చు.

**మా హైదరాబాదు విలేఖరి**

మరొక కోణంనుంచి ఈ సంఘటన చూస్తే, సెక్రటేరియట్ ఘటనలు నివారించలేని వైఫల్యానికి ముఖ్యమంత్రి మాత్రమేగాక, మొత్తం పోలీసు శాఖ సిగ్గుతో తలవంచుకోవాలి. ఎంతోమంది ఉన్నతాధికారులు, పటాలాల పోలీసులు వున్న రాజధాని నగరంలో మూడు నాలుగు వందలమంది జనం దాడినుంచి ముఖ్యమంత్రిని కాపాడుకోలేక పోయారంటే-ఇక ఈ పోలీసులకు ఉద్యోగాలెందుకు? కోట్లు కోట్లు ఖర్చుపెట్టి జీతాలివ్వడమెందుకు? దాదాపు నాలుగైదు గంటలసేపు ముఖ్యమంత్రి తనగదిలో ఒంటరిగా, నిస్సహాయంగా బోనులో ఇరుక్కున్న పిల్లిలా, తోడేళ్ళమంద చుట్టుముట్టిన సాధుజంతువులా, కూర్చుండిపోవలసిరావడం ప్రభుత్వానికి పోలీసుశాఖకు ఎంతఅప్రతిష్ఠ? సిగ్గుచేటు?

* * *

ఇదిలావుంటే ఉద్యోగులనింతగా రెచ్చగొట్టి, ముఖ్యమంత్రిపైకి ఎగదోలిన సెక్రటేరియట్ ఉద్యోగుల నాయకుడు శ్రీ శంకరరావు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావుకు అనుచరుడని, అందువల్లే ఆయనింత బరితెగించాడని, ఒక కథనం. దానిలోని నిజానిజాలను ఇప్పుడు పరిశీలిస్తున్నారు.

ముఖ్యమంత్రి ఉద్యోగులను క్షమించి వదిలేస్తామని మొదట చెప్పినప్పటికీ మంత్రులందరి పట్టుదలతో వారిపై క్రమశిక్షణచర్య తీసుకోవడానికి నిర్ణయించారని తెలుస్తూంది. ఇది ఉద్యోగులలో అరాచకాన్ని మరింత రాజేస్తుందని, పరిశీలకులు భయపడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల సమ్మెను ప్రేరేపించినా ఆశ్చర్యంలేదని వీరిభావన.

★

**ప్రతిమాస్ లక్కీ డ్రా**

సెప్టెంబర్ 5 తేది జరుగవలసిన డ్రాను అనివార్య కారణాలచే అక్టోబర్ 5 తేదీకి వాయిదా వేయడమైనది. గమనించ కోరుతున్నాను.

బి. వి. వర్మ

---

మంచికి, మానవతకు సరిహద్దులు లేవని నిరూపించిన

దయాసాగరుడు, సహృదయ శేఖరుడు

## శ్రీ ఆల్లూరు రామరెడ్డి

దశమ వర్ధంతి

9-9-86 తేది

సందర్భంలో ఆయన పవిత్ర స్మృతికి

ఇదే కర్పూర నీరాజనం

-బంధుమిత్రులు.

